# రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం

- బోదేపల్లిలో రహదారి వెడల్పునకు రూ.కోటి మంజూరు
- రెండు నెలలుగా కొనసాగని పనులు


బోదేపల్లిలో నిలిచిపోయిన రోడ్డు వెడల్పు పనులు

బాల్కొండ: మండలంలోని బోదేపల్లి గ్రామంలో రోడ్డు వెడల్పు పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. అసంపూర్తి పనులతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. గ్రామంలో వన్నెల్(బి) రోడ్డు నుంచి గ్రామం లోపలి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వం కోటి రూపాయల నిధులను మంజూరు చేసింది. సెప్టెంబర్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పనులకు శంకుస్థాపన చేయగా, వారంలోపే పనులను ప్రారంభించారు. దీంతో పనులు వేగంగా సాగుతాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. కానీ రెండు నెలల నుంచి పనులు ముందుకు సాగడం లేదు. రోడ్డు వెడల్పు కోసం ఉన్న రోడ్డుకు ఇరువైపులా కంకర వేయడంతో గ్రామంలోకి వెళ్లడానికి ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

**మండలంలో రోడ్ల దుస్థితి..**

బాల్కొండ మండలంలో పలు రోడ్ల పనులు మధ్యంతరంగా నిలిచిపోయి ఉన్నాయి. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం బాల్కొండ మండలంలో అనేక రోడ్లకు నిధులు మంజూరు చేస్తు శంకుస్థాపనలు చేశారు. పనులను ప్రారంభించారు. కాని ప్రస్తుతం పనులు ముందుకుసాగడం లేదు. బాల్కొండ మండల కేంద్రంలో, మండలంలోని వన్నెల్(బి)లో, కిసాన్‌నగర్‌లో అన్ని రోడ్లకు మెటల్ వేసి వదిలేశారు. కానీ తారు వేయడం మరిచారు. ఫలింతగా ప్రయాణికులు ఆ రోడ్ల గుండా పోవుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి పనులు పూర్తిచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

**సంక్రాంతి తరువాత చేపడుతాం..**

బోదేపల్లిలో నిలిచిన రోడ్డు విస్తరణ పనులను సంక్రాంతి తరువాత చేపడుతాం. రోడ్ల నిర్మాణానికి నిధుల ఇబ్బంది లేదు. పనులను పూర్తి చేయుటకు సిద్ధంగానే ఉన్నాం. త్వరలోనే పనులు పూర్తవుతాయి. – వినీత్, ఏఈఈ, ఆర్‌అండ్‌బీ, బాల్కొండ

## క్లుప్తంగా

### నూతన కార్యవర్గం ఎన్నిక



డొంకేశ్వర్(ఆర్మూర్): జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం (అడహక్) నూతన పాలకవర్గం ఎన్నికైంది. జిల్లా కేంద్రంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఈ ఎన్నికల్లో చీఫ్ ప్రమోటర్‌గా కస్ప శ్రీనివాస్ ఎన్నికయ్యారు. సభ్యులుగా ఎర్ర ఆశన్న, సురకత్తుల పెద్దన్న, మెట్‌పల్లి గంగాధర్, ఎర్రొల్ల శ్రీను, సురేఖ, భాస్కర్, కోట అబ్బయ్య, దత్తు, హరిదాసు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని సభ్యులు ఘనంగా సత్కరించారు.

### పాఠశాలకు నోటీసులు జారీ

సాక్షి ఎఫెక్ట్..

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలకు నోటీసులు జారీ చేసినట్లు ఎంఈవో రాజ గంగారాం తెలిపారు. సాక్షి దిన పత్రికలో శుక్రవారం 'విద్యార్థులను చితకబాదిన పాఠశాల ప్రిన్సిపాల్' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి ఎంఈవో స్పందించి, పాఠశాల యాజమాన్యాన్ని వివరణ కోరుతూ మెమో జారీ చేశారు.

### విశ్రాంత ఉద్యోగుల సేవలు అభినందనీయం



బోధన్: ఉద్యోగ విరమణ అనంతరం స్వచ్ఛందంగా సామాజిక సేవలందించడం అభినందనీయమని బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మశరత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్యసమాజ్ గోశాల భవన్‌లో శనివారం పింఛన్‌దారుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి, మాట్లాడారు. అనంతరం పలువురు విశ్రాంత ఉద్యోగులకు సన్మానించారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధి వెంకట్రావ్, వెంకటరమణ, కౌన్సిలర్స్ శరత్‌రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, అసోసియేషన్ ప్రతినిధులు పార్కి ప్రకాశం, జ్ఞానేశ్వర్, అద్దంకి ఉషాన్, సత్యానంద్,తాటిపాముల శివరాజ్, గంగారాం, రాజలింగం, మెర్సి, పబ్బ మురళి, సూరాబత్తుని శ్రీనివాస్‌రావు, లింగన్న పాల్గొన్నారు.

### ప్రజాపాలనలో పోచారం పాల్గొనకపోవడం సరికాదు



వర్ని: ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొనకపోవడం సరికాదని డీసీసీ డెలిగేట్, రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎలమంచిలి శ్రీనివాస్‌రావు విమర్శించారు. మండలంలోని నెహ్రూనగర్‌లో శనివారం ఆయన, కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రజల మేలు కోరేవారైతే తన అధికారాన్ని ఎందుకు సద్వినియోగం చేసుకోవడం లేదని ప్రశ్నించారు. నాయకులు సురేష్, దశరత్, భజ్యానాయక్, రెడ్డి రాంబాబు, గంగప్పా, రమేష్, ప్రసాద్, లద్దన్న, చందదత్తు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులను ఆపితే ఊరుకోం



వేల్పూర్: బాల్కొండ నియోజకవర్గంలో ఎన్నికలకు ముందు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి మంజూరు చేయించిన ప్రత్యేక నిధులను, పనులను ఆపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించడం హాస్యాస్పదమని, ఇందుకు కాంగ్రెస్‌దే బాధ్యత అని బీఆర్‌ఎస్ నాయకులు పేర్కొన్నారు. మండలకేంద్రంలో శనివారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి పనులను ఆపాలని చూస్తే ఊరుకోం అని అన్నారు. కాంగ్రెస్ నేతలకు చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధి నిధులను యథావిధిగా కేటాయించి, పనులను పూర్తి చేయించాలని హితవు పలికారు. నాయకులు ప్రవీణ్‌రెడ్డి, దొన్కండి నర్సయ్య, పూర్ణానందం, దేవేందర్, ఏలియా, రేగుల్లరాములు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి చేయూత

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఆటో డ్రైవర్ ఇస్మాయిల్ గత నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబానికి శనివారం రూ.30,450 నగదును గ్రామస్తులు అందజేశారు. సంతోష్, గొల్ల లింబాద్రి, కొమ్మెటి రవీందర్, ఇమామ్, గఫార్, సంతోష్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికం..

■ వైభవంగా 'రామయ్య అక్షింతల' శోభాయాత్ర



రుద్రూర్/పోతంగల్: మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో అయోధ్య శ్రీ రాముని పూజిత అక్షింతల కలశానికి శనివారం శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. పోచమ్మ ఆలయం వద్ద గ్రామస్తులు శోభాయాత్రకు ఘన స్వాగతం పలికారు. అలాగే పోతంగల్ మండల కేంద్రంలోనూ అయోధ్య రాముడి అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.

**బాల్కొండ మండలంలో..**



బాల్కొండ: మండలంలోని జలాల్‌పూర్, ముప్కాల్ మండల కేంద్రం, మండలంలోని కొత్తపల్లి, రెంజర్ల, మెండోరా మండలం బుస్సాపూర్ గ్రామాల్లో శనివారం అయోధ్య రాముడి అక్షింతాల కలశాన్నిను ఘనంగా ఊరేగించారు. గ్రామాల్లో సీతారాముల ఉత్సవమూర్తులతో పాటు కలశాన్ని ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మాక్లూర్: అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముని అక్షింతల కలశానికి శనివారం మండలంలోని వల్లభాపూర్ యువకులు, గ్రామస్తులు శోభాయాత్ర



నిర్వహించారు. సర్పంచ్ శిలారి మంజుల సుధాకర్, సోంతే ధనలక్ష్మి, ఆంజనేయులు, సచ్చిన్, సుమన్, మహేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో శనివారం అయోధ్య పూజిత అక్షింతల మహా శోభాయాత్ర ఘనంగా కొనసాగింది. ఈసందర్భంగా మహిళలు మంగళ హారతులతో శోభాయాత్రకు స్వాగతం పలికారు. విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ సభ్యులు, బీజేపీ నాయకులు, మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

■ ఘనంగా అయ్యప్ప ఆరట్టు



బాల్కొండ: మండల కేంద్రంలో శనివారం అయ్యప్ప మాలధరణ స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప ఆరట్టు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయ్యప్ప మాలధారణ స్వాములు చేసిన నృత్యాలు అలరించాయి. గురుస్వామీ గణేష్ మహారాజ్, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తం

**క్యాలెండర్ ఆవిష్కరణ**



పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్ శ్రీ బొర్ర గణపతి ఆలయంలో శనివారం ఆనంద్ ప్రింటర్స్ సహకారంతో నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించారు. వీడీసీ అధ్యక్షుడు పసుపుల సాయి కుమార్, కోశాధికారి పెద్దకాపు రాజు, పీ రఘునాథ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**కళాశాలలో ఫ్రెషర్స్ డే**



మాక్లూర్: మండలంలోని దాస్‌నగర్ విజయ్ రూరల్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి, రెలారే సింగార్ గంగా ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. అలాగే విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు సురేష్, గణేష్, స్వప్న, రాజ్‌కుమార్, వాసుగౌడ్ పాల్గొన్నారు.



పెర్కిట్(ఆర్మూర్): చేపూర్ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు అలరించాయి. ఈసందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ప్రిన్సిపల్ ఆర్‌కే పాండే, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**నియామకం**



బోధన్/రెంజల్(బోధన్): రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన అబ్బగోని లక్ష్మి నర్సయ్య గౌడ్ ఎన్‌హెచ్‌ఆర్‌సీ( నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ) ఈసీ మెంబర్‌గా నియమాకమయ్యారు. కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు బద్దిపడిగ శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల ఆయనకు నియమాక పత్రాన్ని జారీ చేశారు. ఈమేరకు శనివారం లక్ష్మినర్సయ్యగౌడ్ శనివారం బోధన్‌లో మాట్లాడారు. తాను సంస్థ నియమనిబంధనలకు కట్టుబడి పని చేస్తానని పేర్కొన్నారు.

**ఉచిత వైద్య శిబిరం**

నవీపేట: మండల కేంద్రంలోని స్కాలర్స్ హైస్కూల్‌లో శనివారం ఐకేర్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**యోగాతో సంపూర్ణ ఆరోగ్యం**



మోర్తాడ్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమైతుందని యోగా శిక్షకుడు గుర్రపు కిషన్ అన్నారు. స్థానిక సంస్కృతి పాఠశాలలో విద్యార్థులకు ఆయన యోగా శిక్షణ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. విద్యార్థి దశ నుంచి యోగా అలవర్చుకుంటే ఎంతో మేలు అని ఆయన అన్నారు.

**ఉద్యోగవిరమణ**

రుద్రూర్: మండలంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో నాలుగో తరగతి ఉద్యోగి తులసీబాయి పదవి విరమణ చేశారు. దీంతో తులసీబాయిని శనివారం సహచర ఉద్యోగులు సన్మానించారు. కేంద్ర ప్రతినిధులు బాలాజీ నాయక్, శంకర్, నరేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

**ఎంపీడీవోకు ఫిర్యాదు**

భీమ్‌గల్: పాలకరవర్గం అనుమతి లేకుండా ఎటువంటి చెల్లింపులు చేయవద్దని ఎంజీ తండా గ్రామ పంచాయతీ పాలక వర్గం శనివారం ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో గంగామోహన్‌కు ఫిర్యాదు చేశారు. ఈమేరకు గ్రామసభను పాలకవర్గం అడ్డుకున్నారు. సర్పంచ్ రమేష్ తన ఇష్టానుసారంగా బిల్లులను చూపుతూ పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నాడని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌తో గ్రామాభివృద్ధి కమిటీ, పాలకవర్గ సభ్యులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

**వాటర్‌ప్లాంట్ ప్రారంభం**

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం బీఎస్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను జెడ్పీచైర్మన్ విఠల్‌రావు ప్రారంభించారు. ఫౌండేషన్ నిర్వహకుడు బీఎస్‌రావ్, ప్రిన్సిపాల్ శ్రీరాం కుమార్, ఏడీఈ తోట రాజశేఖర్, పాల్గొన్నారు.

## న్యూఇయర్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి

బోధన్‌టౌన్(బోధన్): ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఏసీపీ కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. కోడి పందాలు నిర్వహించినా, ప్రొత్సహించిన సహించేది లేదన్నారు.

భీమ్‌గల్: నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని భీమ్‌గల్ ఎస్‌ఐ హరిబాబు శనివారం తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించకుండా వేడుకలు జరుపుకోవాలన్నారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

వేల్పూర్: డిసెంబరు 31 వేడుకల సందర్భంగా యువకులు పార్టీల పేరిట మద్యం సేవించి వాహనాలు నడుపరాదని వేల్పూర్ ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలో ఆదివారం చాలా చోట్ల ప్రత్యేకంగా డ్రంకన్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామన్నారు.

### ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



పెర్కిట్(ఆర్మూర్)/మాక్లూర్: మాక్లూర్, ఆర్మూర్ మండలాల్లోని ప్రైవేటు పాఠశాలల్లో శనివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు కేకును కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



**లోటస్ పాఠశాలలో క్రిస్మస్..**

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని లోటస్ పాఠశాలలో శనివారం క్రిస్మస్ వేడుకలు, రెడ్ డే వేడుకలు, నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు నృత్యాలు చేస్తు ఆనందంగా గడిపారు. కరస్పాండెంట్ పోహర్ అంబిక, ప్రిన్సిపాల్ పల్లవి, రుచిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి





నికాల్‌పూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో వినోద్ కుమార్.. అంకాపూర్‌లో..

సాక్షి నెట్‌వర్క్, నిజామాబాద్: గ్రామాల్లో స్వీకరిస్తున్న ప్రజా పాలన దరఖాస్తులపై ప్రజలకు వస్తున్న సందేహాలను నివృత్తి చేయాలని ఆర్మూర్ ఆర్డీవో వినోద్ కుమార్ స్థానిక అధికారులను ఆదేశించారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో శనివారం 'ప్రజాపాలన' కార్యక్రమం కొనసాగింది. ఈసందర్భంగా డొంకేశ్వర్ మండలం జీజీ నడ్కుడ, నికాల్‌పూర్ గ్రామాల్లో గ్రామసభల ద్వారా ఆరు గ్యారంటీల పథకాలకు అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఆర్డీవో వినోద్ కుమార్ నికాల్‌పూర్‌లో ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి దరఖాస్తు చేసుకునే విధానంపై వివరించారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పరిశీలించారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే అన్నారు. మాక్లూర్ మండలంలోని మదన్‌పల్లి గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పాల్గొన్నారు. అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. నవీపేటలో ప్రజాపాలన గ్రామసభలో డీపీవో జయసుధ పాల్గొని, మాట్లాడారు. రేషన్‌కార్డు లేని నిరుపేదలు సైతం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత దరఖాస్తు ఫారంతో పాటు తెల్ల కాగితంపై రేషన్ కార్డు లేదని లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వాలని సూచించారు. బోధన్ పట్టణంలోని 13,14,15,16,17,18 వార్డుల్లో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలను మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి పరిశీలించారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. పలు మండలాలు, గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు దరఖాస్తులు స్వీకరించారు.


మదన్‌పల్లిలో..


రాంపూర్‌లో మాట్లాడుతున్న అధికారులు


వీరన్నగుట్ట తండాలో..


పాత వర్నిలో..


ముప్కాల్ మండల కేంద్రంలో..


నవీపేటలో..


హాసాకొత్తూర్‌లో..


పడగల్ గ్రామంలో..


బోధన్ పట్టణంలో..

### వైద్య సిబ్బందిని నియమించాలి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్ హెల్త్ సెంటర్‌లో రెగ్యులర్ డాక్టర్‌ను, వైద్య సిబ్బందిని వెంటనే నియమించాలని ఎస్‌ఎస్‌యూఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం వారు హెల్త్‌సెంటర్ ఎదుట ధర్నా నిర్వహించారు. తెయూ ఎస్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు కొమిరె శ్రీశైలం మాట్లాడుతూ.. వర్సిటీ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి స్పందించి హెల్త్‌సెంటర్, హాస్టల్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేవారు. నాయకులు మహేష్, అభినయ్, సాగర్ నాయక్, రాజేందర్, రాము, విజయ్, అనిల్, గోవింద్ పాల్గొన్నారు.

### కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

నిజామాబాద్‌నాగారం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణరంగ కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం నగరంలో ధర్నా నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి కల్లెడ గంగాధర్ మాట్లాడుతూ.. 14 రంగాల కార్మికులకు అన్ని రకాల ప్రభుత్వ వసతులు అందేలా పథకాలను ప్రవేశపెట్టాలన్నారు. నాయకులు వేణు, హరీఫ్, రమేష్, శ్రీకాంత్, కార్మికులు ఉన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

వర్ని: ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్ని ఎస్సై కృష్ణ కుమార్ వెల్లడించారు. మండలంలోని పాత వర్నిలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం ఆయన విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఓటీపీలను ఇతరులకు చెప్పరాదని, మత్తు పదార్థాలను సేవించరాదని అన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని, సరైన ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

### ఘనంగా ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం



నిజామాబాద్‌అర్బన్: నగరంలో శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని సంఘ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నగర అధ్యక్షుడు విశాల్ జెండావిష్కరణ చేసి, మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే విద్య వ్యతిరేక విధానాలపై ఎస్‌ఎఫ్‌ఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. నాయకులు గణేష్, సందీప్, వేణు,శైలజ, శివకుమార్, నిఖిల్ పాల్గొన్నారు.

**సినిమాలు** తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

- స్క్రీన్-1 – బద్మాష్ గాళ్లకు..(తెలుగు) -12.25, హాయ్‌నాన్న(తెలుగు)- 3.15, ఉమాపతి(తెలుగు)- 6.30, డంకీ (హిందీ)- 10.00
- స్క్రీన్-2 – సలార్ (తెలుగు)- 11.00, 2.35, 6.10, 9.45
- స్క్రీన్-3 – డెవిల్(తెలుగు) - 12.00, 3.10, 6.20, 9.30
- స్క్రీన్-4 – సలార్ (తెలుగు) - 12.15, 10.10, బాబుల్‌గమ్ - 3.50, 7.00

### నూతన కార్యవర్గానికి అభినందన



నిజామాబాద్‌నాగారం: తెలంగాణ విద్యుత్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని విద్యుత్ శాఖ ఎస్ఈ రవీందర్ శనివారం అభినందించారు. ఆయన మాట్లాడుతూ.. సమస్యలను తమ దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తామన్నారు. డీఈ ముక్తర్, నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం..**

పెన్షనర్స్ అసోసియేష గౌరవ సలహాదారుడుగా సుబ్బారావు, అధ్యక్షుడిగా పంచరెడ్డి లక్ష్మన్, వర్కింగ్ ప్రసిడెంట్ ధర్మరాజ్, ఉపాధ్యక్షుడిగా నారాయణ, నర్సారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ అంజాగౌడ్, జాయింట్ సెక్రటరీగా ప్రకాష్, ఆఫీస్ సెక్రటరీ సుధాకర్, ఆర్గనైజింగ్‌సెక్రటరీ సత్యనారాయణ, కోశాధికారి భూమయ్య ఎన్నికయ్యారు.